క్లుప్తంగా

అధ్యాపకుడికి పదోన్నతి



అధ్యాపకుడిని సన్మానిస్తున్న సిబ్బంది

గోదావరిఖనిటౌన్: గోదావరిఖనిప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ అధ్యాపకుడు డా.ఎస్.కలందర్ భాషా అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఖాజా జహీర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజేశ్, సుబ్బారావు, శారద, నరేశ్, సురేశ్, కిరణ్, రామకృష్ణ, కిరణ్మయి, శ్రీదేవి, సంగీత, సౌజన్య, స్రవంతి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

రామగుండం విద్యార్థికి డాక్టరేట్



వీరేందర్‌కుమార్

రామగుండం: మండలంలోని అయోధ్యనగర్‌కు చెందిన పి.వీరేందర్‌కుమార్ పీహెచ్‌డీ విద్యార్థికి కాకతీయ విశ్వ విద్యాలయం బుధవారం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఇంగ్లిష్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దీపాజ్యోతి పర్యవేక్షణలో లైఫ్ టూ లాంగ్వేజ్ టూ లైఫ్ రామచంద్రమౌళి ఇన్ ఇంగ్లిష్ ట్రాన్స్‌లేషన్ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని విశ్వ విద్యాలయానికి సమర్పించారు. దీనిని పరిశీలించిన విశ్వ విద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ మల్లారెడ్డి వీరేందర్‌కుమార్‌కు డాక్టరేట్ ప్రకటించారు.ప్రస్తుతం వీరేందర్ శ్రీచైతన్య ఇనిస్టిట్యూట్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.

అమర జవాన్లకు ఘన నివాళి



నివాళి అర్పిస్తున్న భజరంగ్ దళ్ సభ్యులు

గోదావరిఖని: పుల్వామా అమరవీరులకు విశ్వ హిందూపరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఘనంగా నివాళులర్పించారు. గోదావరిఖని ప్రధానచౌరస్తాలో భారీ ర్యాలీ నిర్వహించి అమరుల త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్ నాయకులు సంపత్‌యాదవ్, తానాజీ జాదవ్, అడిగొప్పుల రాజు, ములుకుంట్ల శ్రీనివాస్, కొండపర్తి లింగన్న, రావుల శ్రీనివాస్, అజయ్, దువాసి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి జాగరణోత్సవం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 18న రాత్రి విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధానచౌరస్తాలో మహాశివరాత్రి మహా జాగరణోత్సవం నిర్వహిస్తున్నట్లు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో మహాశివరాత్రి మహాజాగరణ ఉత్సవం పోస్టర్ ఆవిష్కరించారు. తానిపర్తి గోపాల్‌రావు, అమరేందర్, అందె సదానందం, దామెర శంకర్, రవి పాల్గొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న జక్కుల రాహుల్‌కు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.8లక్షల చెక్కు అందించారు.


గోదావరి ఘాట్ పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

మంథని: మహాశివరాత్రి సందర్భంగా మంథని వద్ద గోదావరి నదికి పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కల్గకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. గోదావరి తీరంలో నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు.

ఆయిల్ పామ్ తోటల సందర్శన



పాల్గొన్న రైతులు

కమాన్‌పూర్: మండలపరిధిలోని పలువురు రైతులు ఏవో బండిప్రమోద్ పర్యవేక్షణలో బుధవారం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్, మంచిర్యాల జిల్లా హాజీపూర్‌లో రైతులు సాగుచేస్తున్న ఆయిల్ పామ్ తోటలు, అందులో పండించే అంతర పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలనకు రైతులు తరలివెళ్లారు. కాగజ్‌నగర్‌లో పేపర్ మిల్లును సందర్శించినట్లు రైతులు తెలిపారు.

మొక్కుబడిగా మండల సభ

- డివిజన్ స్థాయి అధికారుల డుమ్మా
- కిందిస్థాయి అధికారులతో సమస్య పరిష్కారం కావడం లేదంటున్న సభ్యులు



మాట్లాడుతున్న ఎంపీపీ కొండ శంకర్

మంథని: ప్రతీ మూడు నెలలకోసారి నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదికైన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశాలకు అలావచ్చి ఇలా వెళ్తుండడంతో పాటు డివిజన్ స్థాయి అధికారులు సమావేశాలకు డుమ్మాకొట్టడం పరిపాటిగా మారింది. ఈ సందర్భంగాద మంథనిలో బుధవారం నిర్వహించిన మండల సభ ఎంపీపీ కొండ శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ఆర్అండ్‌బీ అధికారులు ఎవరూ హాజరు కాకపోగా కార్మికశాఖ నుంచి జూనియర్ అసిస్టెంట్, నీటిపారుదల శాఖ తరఫున వర్క్ఇన్‌స్పెక్టర్ రావడంతో ఎంపీపీతో పాటు పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయాశాఖలకు చెందిన డివిజన్ స్థాయి అధికారులు హాజరుకావాలని పలుమార్లు సభలో మొరపెట్టుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సభ్యులు వాపోయారు. కింది స్థాయి అధికారులు వస్తుండడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అసలు డివిజన్ స్థాయి అధికారులు సమావేశానికి రావడానికి ఇబ్బందులు ఎమున్నాయని వైస్ ఎంపీపీ స్వరూప్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ అంశంపై సమాధానం ఇచ్చేవారు లేక సమస్య అసంపూర్తిగానే ముగిసింది. భారీ వరదలతో పంటలు, విద్యుత్ స్తంభాలు విరిగి నష్టం వాటిల్లిందని, ఇప్పటి వరకు పైసా నష్టపరిహారం రాలేదని ఉప్పట్ల సర్పంచ్ బడికెల నర్సయ్య అన్నారు. విరిగిన చోట విద్యుత్‌స్తంభాలు అమర్చలేదన్నారు. ఏసీడీ చార్జీల బాదుడు, విద్యుత్ కోతలపై నాగారం సర్పంచ్ బూడిద మల్లేశ్ మాట్లాడారు. సమస్య లేకుండా చూస్తానని విద్యుత్ శాఖ ఏఈఈ మల్లయ్య సమాధానమిచ్చారు. అధికారులు సమావేశాలకు హాజరు కావాలని ఎంపీపీ కొండ శంకర్ కోరారు. ఎంపీడీఓ రమేశ్, జెడ్పీటీసీ సభ్యురాలు తగరం సుమలత, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఎంపీడీవో వర్సెస్ ఎంపీపీ

రామగిరి: రామగిరి ఎంపీపీ, ఎంపీడీవో మధ్య విభేదాలు తారాస్థాయి చేరాయి. ఎంపీడీవో తీరుపై ఎంపీపీ కలెక్టర్ సంగీతకు చేసిన ఫిర్యాదు మేరకు స్థాని క సంస్థల అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ విచారణకు వచ్చారు. ఎంపీపీ, ఎంపీడీవో, ఎంపీటీసీలతో ఎంపీడీవో కార్యాలయ సమావేశమందిరంలో స మావేశమయ్యారు. అయితే ఆయన ఎదుటే ఎంపీపీ ఎంపీడీవో వ్యక్తగత దూషణల వరకూ వెళ్లారు. ఎంపీపీ భర్త ఆరెల్లి కొమురయ్యగౌడ్ తమపై పెత్తనం చేలాయిస్తున్నాడని ఎంపీడీవో కార్యాలయం అధికారులు గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. దీంతో ప్రజాప్రతినిధుల స్థానంలో వారి భర్త లేదా.. బంధు వు అధికారిక సమావేశంలో పాల్గొన్నా.. నిర్ణయాలు తీసుకున్నా సెక్షన్ 37(5)ఆఫ్ టీఎస్ పీఆర్, యాక్ట్ 2018 ప్రకారం క్రిమినల్ ప్రొసీడింగ్స్ జారీచేస్తామ ని 2022 ఆగస్టు 26న ఎంపీపీ పేరిట సర్క్యులర్ ఇచ్చారు. అప్పటినుంచి ఎవరికివారే కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. ఈనెల 9న 2023–24 ఆర్థికసంవత్సరం డీపీజీపీ యాక్షన్ ప్లాన్ తయారీకి ఎంపీడీవో రమేశ్ ఎంపీటీసీలతో సమావేశమై అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలని సూచించారు. అయితే ఎంపీటీసీలుగా ఎన్నికైనప్పటినుంచి నయాపైసా మంజూరు కాలేదని, మండల పరిషత్‌లో నిధులు ఎన్ని ఉన్నాయని ప్రశ్నించారు. ఎంపీడీవో నిధుల నిల్వ వివరాలను ప్రకటించడంతో వాటిని 12 మంది ఎంపీటీసీలతోపాటు కో–ఆప్షన్ సభ్యుడికి సమానంగా కేటాయించాలని తీర్మానించారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ.. తన ప్రమేయం లేకుండానే ఎలా నిర్ణయం తీసుకుంటారని పేర్కొంటూ కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. ఎంపీడీవో డి ప్యూటేషన్ రద్దుచేయాలని కోరారు. సంఘటనపై విచారణ నిమిత్తం కుమార్ దీపక్‌ను పంపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, ఎంపీడీవో మరోసారి వాగ్వాదానికి దిగారు. మెజార్టీ ఎంపీటీసీల తీర్మానమే ఫైనల్ అని, వారు ఎలా తీర్మానం చేస్తే అలా అంటూ కుమార్ దీపక్ వెళ్లిపోయారు. ఎంపీవో భాస్కర్ ఇరువర్గాలను సముదాయించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఎలిగేడు: స్వశక్తి సంఘాల మహిళలకు టీ సెర్ప్ ద్వారా బ్యాంకులు అందిస్తున్న లింకేజీ రుణాలతో ఆర్థికంగా బలోపేతం కావాలని అడిషనల్ డీఆర్డీవో సునీత,ఎస్‌బీఐ చీఫ్‌మేనేజర్ ఉదయ్‌కిరణ్ అన్నారు బుధవారం మండలకేంద్రంలోని ఎస్‌బీఐ శాఖలో లాగిన్‌డే సందర్భంగా 14 స్వశక్తి సంఘాలకు రూ. 1.18 కోట్ల లింకేజీ రుణాలు అందజేశారు. ఎలిగేడు బ్యాంకు మేనేజర్ లింబాద్రి, ఫీల్డ్ ఆఫీసర్ కిశోర్, టీ సెర్ప్ ఏపీఎం సుధాకర్, సీసీలు గీస ఆనంద్, మల్లేశం, వీవోఏలు పాల్గొన్నారు.

నిధులు మంజూరు

రామగిరి: మండలంలోని ఎనిమిది జీపీ భవన నిర్మాణాలకు ఉపాధిహామీ పథకంలో రూ 1.60 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎంపీపీ ఆరెల్లి దేవక్క తెలిపారు. సెంటినరీకాలనీలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. కల్వచర్ల, పన్నూరు, నాగేపల్లి, నవాబ్‌పేట, రాజాపూర్, బుధవారంపేట(రామయ్యపల్లి), చందనాపూర్, లొంకకేసారం గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు ఆమె వివరించారు. నిధుల మంజూరుకు కృషి చేసిన జెడ్పీచైర్మన్ పుట్టమధు, మంత్రి కొప్పుల ఈశ్వర్, నిధులు మంజూరు చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు జీపీ పాలక వర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

దివ్యాంగుల గుర్తింపు శిబిరం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లిలో బుధవారం ఎన్టీపీసీ సీఎస్ఆర్, జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల గుర్తింపు శిబిరం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి వికలాంగులు హాజరయ్యారు. 103 మంది దివ్యాంగులు హాజరుకాగా.. బ్యాటరీ ట్రైసైకిళ్లు 35, ట్రైసైకిళ్లు 9, క్యాలిపర్స్ 8, వీల్‌చైర్స్ 13, వినికిడి యంత్రాలు 28, ఎంఆర్ కిట్స్ 3, చంకకర్రలు/వివిధ ఉపకరణాలు 7 పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్‌ఖాన్, అంతర్గాం జెడ్పీటీసీ ఆముల నారాయణ, ఎంపీపీ దుర్గం విజయ, సీడీపీఓ పుష్పలత, ప్రత్యేకాధికారి మోతె సమ్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బి.కృష్ణ, ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నిశాంత్, అంగన్‌వాడీ సిబ్బంది హాజరయ్యారు.

పర్వతారోహణ శిబిరంలో కేడెట్ల సత్తా

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వడిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ కేడెట్లు ఎస్సారార్ (కరీంనగర్) కళాశాలలో నిర్వహించిన పర్వతారోహణ శిబిరం ఎంపికలో ప్రతిభను కనబర్చారు. పెద్దపల్లి కళాశాలకు చెందిన కేడెట్లు మీనాక్షి, నిహారిక, నిఖిత, సాయి, నదీం, వంశీ పరుగుపందెం, డిప్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చి ఎంపికైనట్లు కెప్టెన్ సంజీవ్ తెలిపారు. జాతీయ స్థాయి శిబిరానికి ఎంపికైన కేడెట్లను ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకబృందం అభినందించింది.

న్యాయవాద రక్షణచట్టం తేవాలి

మంథని: న్యాయానికి రక్షణ కల్పించే న్యాయవాదులపై ఇటీవలి కాలంలో దాడులు పెరిగిపోయాయని భౌతికదాడులు, బెదిరింపులు, హత్యలు చోటుచేసుకుంటున్నాయని, ఈక్రమంలో న్యాయవాద రక్షణ చట్టం తెచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంథని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు హరిబాబు, రమణకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంథని ప్రాంతంలో జరిగిన న్యాయవాద దంపతుల హత్య జరిగిన ఫిబ్రవరి 17ను బ్లాక్ డేగా ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలిపి ప్రభుత్వానికి, హైకోర్టుకు తమ డిమాండ్లను తెలియజేద్దామన్నారు.

గీతకార్మికుడికి గాయాలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామానికి చెందిన పూరెల్ల తిరుపతి అనే గీత కార్మికుడు బుధవారం తాటి చెట్టు పై నుంచి జారిపడడంతో గాయాలపాలయ్యాడు. గమనించిన సహచర కార్మికులు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. తిరుపతి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గీతకార్మికుల సంఘ నాయకులు కోరారు.

ఆధ్యాత్మికం

కోరిన కోర్కెలుతీర్చే కత్తెరశాల మల్లన్న



కత్తెరశాల మల్లన్నను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

ఓదెల: మండలంలోని కనగర్తి గ్రామం కత్తెరశాల మల్లన్న పట్నాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జెడ్పీటీసీ గంట రాములుయాదవ్ పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. యాదవులు ఆరాధ్య దైవమైన కత్తెరమల్లన్న పట్నాలు బోనాలను తిలకించారు. మల్లన్న ఆలయం అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. సర్పంచు కోట దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీ ఆరెల్లి సరోజన, నాయకులు పాల్గొన్నారు.

శ్రీషిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం

రామగుండం: స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలో కొండపై నెలకొన్న శ్రీషిర్డీసాయిబాబా 27వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం రెండోరోజు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఆలయకమిటీ చైర్మన్ సతీశ్‌కుమార్, మల్లేశం, పూజారి రాంపెల్లి శ్రీనివాస్‌శర్మ తదితరులున్నారు.

ధూళికట్టలో వైభవంగా ఎల్లమ్మ పట్నం

ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలో గౌడకులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీరేణుక–ఎల్లమ్మ పట్నాలు ఘనంగా నిర్వహించారు. పంబాల పూజారులు ఆలయం ఎదుట ఎల్లమ్మతల్లికి లగ్నపట్నం వేసి ఎల్లమ్మ తల్లి కథను ఆలపించారు. గౌడసంఘం మహిళలు ఎల్లమ్మతల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం అమ్మవారి నాగవెల్లిపట్నంతో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి.

ఘనంగా పర్వతాల మల్లన్న కల్యాణం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మంగపేట జీపీ పరిధి నూనేటిపల్లెలో బుధవారం పర్వతాల మల్లన్న కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్ దంపతులు స్వామివారి కల్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించారు. పట్నాలు, బోనాలు, మంగళహారతులతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, సర్పంచు బుర్ర మంగ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడ్డు రాజకొమురయ్య వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. యాదవ సంఘం అధ్యక్షుడు నూనేటి వెంకటేశ్, రాజయ్య, సదానందం రమేశ్, మల్లయ్య,రాజమల్లు, శ్రీనివాస్, కొమురయ్య,కుమార్, గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న పట్నాలు

ధర్మారం: మండలంలోని నర్సింహులపల్లి, చింతలపల్లి గ్రామాల్లో యాదవసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లన్న పట్నాలకు మాజీ జెడ్పీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుండేటి జితేందర్‌రెడ్డి, నాయకులు మంద సంపత్, నార లక్ష్మణ్, మహేందర్, తిరుపతి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీలో మేట్లకు ప్రాధాన్యమివ్వాలి



వివేక్‌కు వినతిపత్రం ఇస్తున్న మేట్లు

కాల్వశ్రీరాంపూర్: ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్‌అసిస్టెంట్లతోపాటు తమకు ప్రాధాన్యమివ్వాలని కాల్వశ్రీరాంపూర్‌కు వచ్చిన పెద్దపల్లి మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గడ్డం వివేక్ వెంకటస్వామికి బుధవారం మేట్లు వినతిపత్రం సమర్పించారు రాష్ట్ర ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించినప్పుడు కరోనా కష్టకాలంలో ఉపాధిహామీ పనులు ముమ్మరంగా చేయించామని ప్రస్తుతం తమను విస్మరించడం అన్యాయమని వాపోయారు. మేట్ల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి తమకు ప్రాధాన్యతకల్పించాలని వివేక్‌ను వేడుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాలమాకుల అశ్విత్ కుమార్, ఉపాధ్యక్షుడు దబ్బెట సంతోష్‌కుమార్ సల్వాల శైలజ, కోటేశ్, వినోద్‌కుమార్, మొగిలి, క్రాంతికుమార్, లక్ష్మణ్, స్వరూప పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో మోడల్ విద్యార్థుల ప్రాజెక్టు వర్క్



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఉదయ్‌కిరణ్

రామగుండం: మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు బుధవారం ప్రాజెక్టు వర్క్ నిమిత్తం అంతర్గాం మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ ఏర్పాటు లక్ష్యం, పనితీరు, వైద్య సిబ్బంది విధులు, సిబ్బంది బాధ్యతలు, రోగులకు లభించే వైద్యసేవలు, రోగులకు పంపిణీచేసే మందుల వివరాలు, పీహెచ్‌సీలో నిర్వహించే ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై మండల వైద్యాధికారి ఉదయ్‌కిరణ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈమేరకు విద్యార్థులు డాక్టర్ చెప్పిన విషయాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో స్టాఫ్‌నర్స్ జయకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఫార్మాసిస్టు విష్ణువర్ధన్, ఆశవర్కర్ మంజుల, హెల్త్ అసిస్టెంట్ సురేశ్ ఉన్నారు.

కాశీ టు రామేశ్వరం



రామేశ్వరం వెళ్తున్న పీఠాధిపతి బృందం

గోదావరిఖనిటౌన్: పీఠాధిపతి వామన్ మహారాజ్ భోయర్ గురువు శివ భక్తుల బృందం కాశీ నుంచి కాలినడకన రామేశ్వరంకు పాదయాత్రగా గోదావరిఖ రోడ్డుమార్గం గుండా వెళ్తూ తారసపడ్డారు. వారిని పలకరించగా తాము తొమ్మిది మంది బృందంతో 33 రోజుల క్రితం కాశీనుంచి బయలు దేరామని రామేశ్వరం చేరడానికి ఇంకా 30 రోజుల సమయం పడుతుందన్నారు. 2017లో కాలినడక వెళ్లానని, మళ్లీ ఇప్పుడు వెళ్తున్నామన్నారు. కావటి ద్వారా కాశీలోని జలాన్ని రామేశ్వరంలో కలిపి అక్కడి నుంచి జలాన్ని ఈ కావడి ద్వారా కాశీకి తీసుకెళ్తామని శివభక్తులు తెలిపారు.

బదిలీపై వెళ్తున్న డీఈఈకి ఆత్మీయ వీడ్కోలు



లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న జేఎన్‌టీయూ సిబ్బంది

రామగిరి: మండలంలోని సెంటినరీకాలనీ జేఎన్‌టీయూ కళాశాల డీఈఈ రోళ్ల లక్ష్మణ్‌కు బదిలీ కాగా బుధవారం ఆయనకు కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు. కళాశాలలోని ప్రిన్సిపాల్ చాంబర్‌లో ఈ సందర్భంగా సన్మానించి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి దుర్గారావు, సూపరింటెండెంట్ రవి కుమార్, పీడీ పింగిళి కృష్ణారెడ్డి, సుమన్, ఏఈఈ ప్రభాకర్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

హత్యకేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష

కాల్వశ్రీరాంపూర్: హత్య కేసులో మండలంలోని మ ంగపేట గ్రామానికి చెందిన కారెంగుల శ్రీనివాస్‌కు యావజ్జీవ శిక్షతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి ఎం.నాగరాజు బుధవారం తీ ర్పు చెప్పినట్లు రామగుండం సీపీ ప్రకటనలో తెలి పారు. మంగపేటకు చెందిన కారెంగుల శ్రీనివాస్ 1–3–2021లో భూ తగాద విషయంలో అదే గ్రా మానికి చెందిన కారెంగుల మల్లమ్మను ఇనుపరాడ్‌తో దాడి చేయడంతో బాధితురాలు చికిత్సపొందు తూ మృతిచెందింది. మృతురాలి కుమారుడు రెంగు ల రమేశ్ ఫిర్యాదుతో అప్పటి ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదుచేశారు. సుల్తానాబాద్ సీఐ ఇంద్రసేనారెడ్డి కేసు విచారించి నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. తదుపరి వి చారణ అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశా రు. ఇరువురి వాదనలు విన్న జడ్జి ఎం.నాగరాజు, నిందితుడు కారెంగుల శ్రీనివాస్‌కు యావజ్జీవ శిక్ష, జరిమానా విధించారు. నేరస్తుడికి శిక్ష పడటానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ జ్యోతిరెడ్డి సాక్షులను ప్రవేశపెట్టి తమ వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన అప్పటి ఎస్సై వెంకటేశ్వర్లు, ప్రస్తుత ఎస్సై జి.రాజవర్ధన్, తదితరులను సీపీ రెమా రాజేశ్వరి, పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేశ్‌ను అభినందించారు.

అవిశ్వాసానికి కారణాలు ప్రజలకు చెప్పాలి



మాట్లాడుతున్న ఉపసర్పంచ్ జ్యోతి, ఇతరులు

పాలకుర్తి: తనపై అవిశ్వాసం ప్రకటించిన వార్డుసభ్యులు కారణాలను ప్రజలకు వివరించాలని బామ్లానాయక్‌తండా ఉప సర్పంచ్ బదావత్ జ్యోతి డిమాండ్ చేశారు. సోమవారం వార్డు సభ్యులు జ్యోతిపై అవిశ్వాసం ప్రకటిస్తూ జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదుచేసిన నేపథ్యంలో బుధవారం బసంత్‌నగర్‌లో సమావేశంలో తన మద్దతుదారులతో కలిసి మాట్లాడారు. మహిళా ప్రజాప్రతినిధి అయిన తనపై రాజకీయ దురుద్దేశంతో సర్పంచ్ వార్డుసభ్యులను ప్రలోభాలకు గురిచేసి తనపై అవిశ్వాసం ప్రకటించేలా కుట్రపన్నారని ఆరోపించారు. గ్రామప్రజల్లో తనకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక సర్పంచ్ రెండేళ్లుగా తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని, గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులపై సమాచారం ఇవ్వకుండా మానసిక వేదనకు గురిచేస్తున్నాడన్నారు. సర్పంచ్ అవినీతి, అక్రమాలపై పూర్తిస్థాయి ఆధారాలతో కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తానని జ్యోతి తెలిపారు. సమావేశంలో నాయకులు బదావత్ శంకర్, బదావత్ అంజికుమార్, మూడ్ శివకుమార్, ఇస్లావత్ సమ్మయ్య, జగన్, సమ్మయ్య, రాజేష్, నరేష్, రాజు, బుజ్జి, చంటి తదితరులు పాల్గొన్నారు.

శుభ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



పత్రిక ఆవిష్కరిస్తున్న ఆర్జీ–2 జీఎం మనోహర్

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీత్రిదండి దేవనాథ జీయర్ స్వామి పర్యవేక్షణలో నిర్వహించే శ్రీలక్ష్మీ గోదాసమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి త్రయాహ్నిక చతుష్కుండాత్మక, తృతీయ పుష్కరోత్సవాల శుభ ఆహ్వాన పత్రికను బుధవారం ఆర్జీ–2 జీఎం మనోహర్ పండితులతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా పండితులు శ్రీజగన్నాథచార్యులు మాట్లాడుతూ ఈనెల 27 నుంచి మార్చి 2 వరకు ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సింగరేణి అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోమట్స్ కంపెనీ ప్రతినిధులతో జీఎం భేటీ

గోదావరిఖని: కోమట్స్ ఇండోనేషియా కంపెనీ ప్రతినిధులతో ఆర్జీ–2 జీఎం ఎ.మనోహర్ భేటీ అయ్యారు. 80 కేఎల్ సామర్థ్యం గల రెండు వాటర్ ట్యాంకర్లను వినియోగిస్తున్న క్రమంలో ప్రతినిధులతో బుధవారం సమావేశమయ్యారు. ఫైర్ ఫైటింగ్ అవసరాలలో సమర్థవంతంగా పని చేసి ఉత్పత్తికి ఆటంకం రాకుండా ఎక్కువ పని గంటలు వినియోగించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ నర్సింహారావు, ప్రాజెక్ట్ ఇంజినీర్ దుర్గాప్రసాద్, కోమట్స్ కంపెనీ ప్రతినిధులు తదితరులున్నారు.

క్రమశిక్షణ చర్యలు ఉపసంహరించుకోవాలి



వినతిపత్రం ఇస్తున్న ఓసీపీ–1 ఉద్యోగులు



వినతిపత్రం ఇస్తున్న మైనింగ్ సిబ్బంది

- ప్రమాదాలకు మైనింగ్ స్టాఫ్‌ను బాధ్యులు చేయడం సరికాదు
- మైనింగ్‌సిబ్బంది డిమాండ్

రామగిరి/గోదావరిఖని: సింగరేణి గనుల్లో చోటు చేసుకుంటున్న గని ప్రమాదాలకు మైనింగ్ స్టాఫ్‌ను బాధ్యులు చేయడం సరికాదని ఆర్జీ3, ఏపీఏ ఏరియాల మైనింగ్ స్టాఫ్ వేల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. కేటీకే ఓసీపీ3 ప్రాజెక్టులో రెండు రోజుల క్రితం జరిగిన ప్రమాదానికి మైనింగ్ స్టాఫ్‌ను బాధ్యుల్ని చేస్తూ ప్రకాశ్ అనే మైనింగ్ అధికారిని డిస్మిస్ చేయడాన్ని నిరసిస్తూ బుధవారం ఆర్జీ3, ఏపీఏ ఏరియాల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గనులపై సంబంధిత గని అధికారులకు వినతిపత్రం అందించారు. మైనింగ్ సూపర్‌వైజర్‌పై యాజమాన్యం చేపట్టిన క్రమశిక్షణ చర్యను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు నాగెల్లి సాంబయ్య, బత్తుల రమేష్, వెంకట స్వామి, చిప్ప శ్రీనివాస్, వెంకటరమణారెడ్డి, సాదిక్ కొమరారెడ్డి, లక్ష్మారెడ్డి, కె.వి శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి, సుధాకర్, రామకృష్ణ పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్లు వర్తింపజేయాలి

- కోటిసంతకాల సేకరణతో సర్కార్‌పై ఒత్తిడి పెంచుదాం
- బీఎస్పీ జిల్లా కార్యదర్శి రియాజ్



రిలే దీక్షల్లో పాల్గొన్న నాయకులు

పెద్దపల్లిరూరల్: జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు వర్తింప జేసినపుడే విద్యా, ఉద్యోగరంగాల్లో న్యాయం జరుగుతుందని బహుజన సమాజ్‌వాది పార్టీ జిల్లా కార్యదర్శి రియాజ్, న్యాయవాది డీపీఎస్ మూర్తి అన్నారు. పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో 21 రోజులుగా బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష సారథ్యంలో రిలేదీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం దీక్షలో పెద్దపల్లి, ముత్తారం, మంగపేట గ్రామాలకు చెందిన పలువురు మహిళలు దీక్షల్లో పాల్గొన్నారు. బీసీగణన చేపట్టాలని, రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన కోటిసంతకాల సేకరణ, రిలేదీక్షలతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి బీసీల హక్కులను సాధించుకుందామన్నారు. కార్యక్రమంలో నాయకులు సవిత, మానస, రజనీకాంత్, రాజయ్య, రమేశ్, శ్రీనివాస్, బాబా, అజయ్, అరుణ్, రవి, శ్రీధర్ తదితరులున్నారు.

వివాహ వేడుకలకు ప్రజాప్రతినిధులు



వధూవరులను ఆశీర్వదిస్తున్న హరీశ్‌రావు

కాల్వశ్రీరాంపూర్: ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి వాసంతి దంపతుల కూతురు సంజన అల్లుడు పరీక్షిత్ సాయినాథ్‌రెడ్డి వివాహ వేడుకకు ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, శాసనమండలి చీఫ్‌విప్ ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఆర్టీసీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు, జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.